క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, పలు మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని కింద తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు.

- ఉదయం 6 నుంచి 8 గంటల వరకు...
  ఎస్‌బీహెచ్ ఆఫీసర్స్ కాలనీ, ఇందిరానగర్, ఎస్ఆర్ఎం కాలేజ్ ఏరియా, దిల్‌సుఖ్‌నగర్ డిపో, లక్ష్మీ మోటార్స్, విజయ డయాగ్నస్టిక్ సెంటర్, మారుతీ మందిర్, దిల్‌సుఖ్‌నగర్ మెయిన్‌రోడ్ పరిసర ప్రాంతాలు.
- ఉదయం 8 నుంచి 10 గంటల వరకు...
  న్యూహనుమాన్ టెంపుల్, భవానీనగర్, ద్వారకాపురి, ప్రతాప్‌నగర్, భాష్యం స్కూల్ పరిసర ప్రాంతాలు.

నాణ్యతతో అభివృద్ధి పనులు చేపట్టాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ డీఈ రామోదర్‌రావుతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణలతో అభివృద్ధి పనులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నిట్టూ కృష్ణ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పవన్‌రెడ్డి, శ్రావణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి



చైర్మన్ వాసుదేవరెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న దివ్యాంగులు

చాదర్‌ఘాట్: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి తెలిపారు. గురువారం శారీరక వికలాంగుల ఉద్యోగ సాధన సమితి నాయకులు మలక్‌పేటలోని వికలాంగుల సంక్షేమ భవన్‌లోని కార్యాలయంలో ఆయనను కలిసి దివ్యాంగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగుల రోస్టర్ పాయింట్ తగ్గించే విషయాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమస్యల పరిష్కారానికి మంత్రితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో నారా నాగేశ్వరరావు, కొల్లి నాగేశ్వరరావు, సుమన్, నాగరాజు, రామచందర్ పాల్గొన్నారు.

బాగున్న రోడ్లకే సొగబులు!



హస్తినాపురం ఈస్ట్ కాలనీలో కొత్త రోడ్డు నిర్మాణం కోసం పాత రోడ్డును తవ్వేసిన దృశ్యం



హస్తినాపురం డివిజన్ విశ్వేశ్వరాయ ఇంజినీర్స్ కాలనీలో అభివృద్ధికి నోచుకోని మట్టి రోడ్డు

- మట్టిరోడ్లను పట్టించుకోరు
- ఇదీ జీహెచ్ఎంసీ పనితీరు

వనస్థలిపురం: 'రాజుల సొమ్ము రాళ్ల పాలు' అన్న చందంగా జీహెచ్ఎంసీ నిధులు రోడ్ల అభివృద్ధి పేరిట దుర్వినియోగం అవుతున్నాయి.. అభివృద్ధికి నోచుకోని రోడ్ల సంగతి అటుంచితే.. బాగున్న రోడ్లకే మళ్లీ మళ్లీ మరమ్మతులు చేయడం, రోడ్డు మొత్తాన్ని తవ్వేసి తిరిగి కొత్త రోడ్లు వేయడం వంటివి చేస్తున్నారు. అభివృద్ధి పేరిట డివిజన్లలో చేపడుతున్న పనులు కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు లబ్ధి చేకూర్చడానికేనని కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు.

పలు కాలనీల్లో ఇంకా మట్టి రోడ్లే..

ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని శివారు డివిజన్లలో పలు కాలనీలు ఇంకా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. బీఎన్‌రెడ్డి నగర్, హస్తినాపురం, హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో పలు కాలనీలు ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు కావస్తున్నా కాలనీలలో ఇంకా మౌలిక వసతులు సమకూరలేదు. చాలా కాలనీల్లో మట్టి రోడ్లులే దర్శనమిస్తున్నాయి. తమ కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. అరకొర పనులు తప్ప పూర్తిస్థాయిలో కాలనీలు అభివృద్ధి చెందడం లేదని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు.

బాగున్న చోటే మళ్లీ అభివృద్ధి..

శివారు కాలనీలలో పరిస్థితి ఇలా ఉంటే ఇప్పటికే అభివృద్ధి చెందిన కాలనీల్లో పరిస్థితి మరోలా ఉంది. ఆయా కాలనీల్లో ప్రముఖ వ్యక్తులు నివాసం ఉంటుండటంతో ఎలాంటి సమస్య వచ్చినా త్వరితగతిన సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగం పూనుకుంటోంది. రోడ్లు కాసింత గుంతలమయంగా మారితే చాలు వెంటనే ఆ రోడ్డును పూర్తిగా తవ్వేసి కొత్త రోడ్లు నిర్మించడానికి సైతం అధికారులు వెనుకాడడం లేదు. మరమ్మతులు చేపడితే సరిపోయే చోట కూడా కొత్త రోడ్ల నిర్మాణాలు చేపడుతుండటంతో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. అదే నిధులతో రోడ్లు లేనిచోట రోడ్లు నిర్మిస్తే బాగుంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.

కాలనీలో పూర్తిస్థాయిలో రోడ్లు నిర్మించాలి

మా కాలనీ ఏర్పడి 15 సంవత్సరాలు అవుతోంది. ఇప్పటికీ కాలనీలో ఇంకా పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పడలేదు. ఇంకా పలుచోట్ల మట్టి రోడ్లులే ఉన్నాయి. ఎగుడు దిగుడు గుంతల రోడ్లతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలి.

– ఎ.గణేష్, గాయత్రినగర్, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్

మోదీ పాలనలో మెరుగ్గా దేశాభివృద్ధి



బీజేపీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న భారతీ బెన్ షియాల్

సైదాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో దేశాభివృద్ధి మెరుగ్గా ముందుకు సాగుతున్నదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ భారతీ బెన్ ధీరూబాయ్ షియాల్ అన్నారు. బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధికార ప్రతినిధి వీరేంద్రబాబు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఐఎస్‌సదన్ డివిజన్ వినయ్‌నగర్ కాలనీలో యాకుత్‌పురా నియోజకవర్గ బీజేపీ అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీ బెన్ మాట్లాడుతూ, దేశంలో అన్ని వర్గాల వారి అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలంగాణలో లబ్ధిదారులకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ అత్యధిక స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యువమోర్చా జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సోలంకి శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసుల చర్యలు



కాలనీవాసులతో మాట్లాడుతున్న పోలీసులు

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బాలాజీనగర్ కాలనీ ప్రధాన రహదారిలోని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ట్రాఫిక్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ట్రాఫిక్ ఉన్నతాధికారులను కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం వనస్థలిపురం ట్రాఫిక్ అధికారులు కాలనీలోని రహదారిలో పార్కు చేసిన వాహనాలను తొలగించి హద్దులను ఏర్పాటు చేశారు. అనంతరం దుకాణదారులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బుద్ద లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ముదుపు సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బుతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం అభినందనీయం



మాధవనగర్‌లో కమ్యూనిటీహాల్‌కు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట: కాలనీవాసులు సొంతంగా నిధులు పోగు చేసుకుని కమ్యూనిటీహాల్‌ను నిర్మించుకునేందుకు ముందుకు రావటం అభినందనీయమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లోని మాధవనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీలో నిర్మించనున్న కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంతంగా కమ్యూనిటీహాల్ నిర్మాణానికి కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు హనుమంతరెడ్డి, బెనర్జీ, మోహన్‌రెడ్డి, కోదండం, అనసూయ, నర్సింహ్మ గుప్తా, సత్తయ్య, విజయలక్ష్మి, పుష్పమ్మ, మాధవి, ప్రేమ్‌కుమార్, వెంకటమ్మ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వసతికి దరఖాస్తుల ఆహ్వానం

సైదాబాద్: విశ్వహిందూ పరిషత్ సేవా విభాగమైన కరుణశ్రీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కారుణ్య సింధు ఆశ్రమం అనాథ బాలలను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నదని ఆశ్రమ కార్యదర్శి పుప్పాల వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం ఐఎస్‌సదన్ డివిజన్ కృష్ణానగర్‌లోని ఆశ్రమంలో ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రుల ఆలనా పాలన లేని అనాథ బాలలకు తమ ఆశ్రమంలో ఉచితంగా వసతి, భోజనం, విద్య అందిస్తున్నామన్నారు. అనాథ బాలలను గుర్తించిన వారు వారిని ఈనెల 11న ఆశ్రమానికి తీసుకొచ్చి చేర్పించవచ్చని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నం: 9000889785, 7386247393 లో సంప్రదించాలని కోరారు.

ఆర్యవైశ్య భవన్‌లో రెండు జంటలకు ఉచిత వివాహం

మలక్‌పేట: జగిని ఫర్నిచర్స్ అధినేత జగిని శ్రీనివాస్ గుప్తా, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నాగమళ్ల అనిల్‌కుమార్ గుప్తాల ఆధ్వర్యంలో గురువారం మలక్‌పేట ఆర్యవైశ్య భవన్‌లో వికలాంగుల జంట లలిత-శ్రీనివాస్‌లకు ఉచితంగా వివాహం జరిపించారు. అలాగే, జడ్చర్లకు చెందిన నిరుపేద జంట కవిత-వేణుల వివాహాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. ఈ వివాహాలకు మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ పి.రవికుమార్, హైదరాబాద్ సిటీ అడిషనల్ డీసీపీ పోల విజయకుమార్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సంఘ సేవకులు ఊర రమేష్, పెద్ది శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్ సురేష్, బాలరాజ్, సాయిచంద్, నాగకృష్ణ పాల్గొన్నారు.

శ్రద్ధగా చదువుకొని మంచి పేరు తేవాలి



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ విద్యార్థుల సూచించారు. కొత్తపేట డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాల విద్యార్థులకు నూతన పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని వారికి తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణరెడ్డి, శైలజ, చంద్రలేఖ, లక్ష్మీనారాయణ, రాణి, వసంతబాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జేపీఆర్ జన్మదిన వేడుకలు



జేపీఆర్‌ను గజమాలతో సత్కరించిన మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ



పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

మన్సూరాబాద్: టీపీసీసీ డెలిగేట్, కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి (జేపీఆర్) జన్మదిన వేడుకలు గురువారం మన్సూరాబాద్ సెంట్రల్‌బ్యాంక్ కాలనీలోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి. మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ హాజరై జేపీఆర్‌ను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం శాంతికి చిహ్నంగా పావురాలను ఎగురవేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నేత బద్దుల వెంకటేష్‌యాదవ్, కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, బుద్ధ సత్యనారాయణ, ఎర్రంబెల్లి సతీష్ రెడ్డి, షరీఫ్, పెంటయ్య, కిషోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. స్పందన అనాథాశ్రమంలో బియ్యం, నిత్యావసర వస్తువులు, పండ్లు, పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

టికెట్ ఇప్పించేందుకు కృషి చేస్తా: సర్వే

మన్సూరాబాద్: గత 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి కృషి చేశాడని, రాబోయే ఎన్నికల్లో ఎల్‌బీనగర్ టికెట్ ఇప్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణఅన్నారు. జక్కిడి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలకు సర్వే సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎల్‌బీనగర్‌లో ఎంతో మంది నాయకులు పదవులకు ఆశపడి పార్టీలు మారారని, పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న నాయకులకే రానున్న ఎన్నికల్లో టికెట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. నాయకులు బొల్లు కిషన్, మిద్దెల జితేందర్, బద్దుల వెంకటేష్‌యాదవ్; గజ్జి భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలోని గొలుసు స్నాచింగ్

హస్తినాపురం: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలోని పుస్తెల తాడును బైకుపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని యువకులు తెంచుకుని పారిపోయారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఎన్‌జీఓస్ కాలనీకి చెందిన సీతామహాలక్ష్మి (42) బుధవారం రాత్రి ఎన్‌జీఓస్ కాలనీ బస్టాప్ పక్కన ఉన్న ప్రణయ్ క్లాత్ స్టోర్ నుంచి ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తోంది. అదే సమయంలో వెనుకనుంచి బైకుపై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని దుండగులు ఆమె మెడలో ఉన్న 8 గ్రాముల బంగారు పుస్తెలతాడును తెంచుకుని పారిపోయారు. వెంటనే సీతామహాలక్ష్మి దొంగా దొంగా అంటూ పెద్ద పెట్టున అరిచినా ఎవరూ పట్టించుకోకపోవడంతో దొంగలు పారిపోయారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'మిషన్ కాకతీయ'తో రాష్ట్రం సస్యశ్యామలం

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్: కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన గొలుసుకట్టు చెరువులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ పథకాన్ని తీసుకురావడంతో నేడు చెరువులన్నీ నీటితో నిండి తెలంగాణ సస్యశ్యామలంగా మారిందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి హయత్‌నగర్‌లోని బాతుల చెరువు వద్ద జరిగిన చెరువుల పండుగలో ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తాతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో అనేక చెరువుల్లో నేడు జలకళ సంతరించుకుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌తో మూడు జిల్లాల్లో సాగు నీటి సమస్య తొలగిపోనుందన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని చెరువులన్నీ మురుగు నీటితో నిండిపోతున్నాయని, స్థానిక ముదిరాజ్‌ల కృషి కారణంగా కేవలం బాతుల చెరువులో మాత్రమే శుభ్రమైన నీరు ఉందన్నారు. వరద నీటితో ప్రజలు ఇబ్బంది పడకుండా ఎస్‌డీపీ ద్వారా కాలువలను నిర్మిస్తున్నామని, ప్రతి చెరువులో కలుస్తున్న మురుగు నీటిని మూసీ వరకు తరలిస్తామన్నారు. ఈ సందర్భంగా గంగపూజ, బోనాలు, బతుకమ్మ కోలాటాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు సంధ్యారాణి, జయశ్రీ, ఏసీపీ పురుషోత్తంరెడ్డి, డీసీ మారుతీ దివాకర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎంటమాలజీ అధికారి, రజిని, ఇరిగేషన్ అధికారి ప్రసాద్, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు పిడుగు శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో...) టమోటా 27, వంకాయ 28, బెండ 45, పచ్చిమిర్చి 65, కాకర 38, బీర 45, క్యాలీఫ్లవర్ 28, క్యాబేజీ 13, కారెట్ 47, దొండ 28, ఆలు 20, ఉల్లి 16, గోకర 40, దోస 16, సొర 15, పొట్ల 18, అరటి 10, చిక్కుడు 75, అర్వి 40, మునగ 65, చిలగడదుంప 40, బీట్‌రూట్ 27, కీర 23, ఫ్రెంచ్ బీన్స్ 105, కాప్సికమ్ 55. ఈ ధరలు శుక్రవారం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

అంధత్వ నివారణకు 'కంటివెలుగు'

బడంగ్‌పేట్: కంటి చూపు సమస్య ఉన్నవారు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ చిగురింత పారిజాత అన్నారు. గురువారం 19వ డివిజన్ లోకాయుక్త కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నేత్ర శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ నివారణ కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కంటి జబ్బు ఉన్నవారు వినియోగించుకోవాలని సూచించారు. కంటి పరీక్ష అనంతరం వైద్యులు ఉచితంగా మందులు, కళ్లద్దాలు ఇస్తారని, అవసరమైతే శస్త్ర చికిత్స చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అమిత, నాయకులు శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, మోతిలాల్, మనోహర్, ధన్వంతర్‌రెడ్డి, భాను పాల్గొన్నారు.

మీర్‌పేటలో..

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ 36వ డివిజన్ ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీలో కంటి వెలుగు శిబిరాన్ని కార్పొరేటర్ ఎడ్ల మల్లేశ్ ముదిరాజ్ ప్రారంభించి మాట్లాడారు. నేత్ర సంబంధిత సమస్యలతో బాధపడుతున్న డివిజన్ ప్రజలు కంటివెలుగు కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఆయన కంటి అద్దాలు పంపిణీ చేశారు.

చేపల దిగుమతి స్థాయి నుంచి ఎగుమతికి చేరాం



సరూర్‌నగర్ స్టేడియంలో చేప వంటకాలను పరిశీలిస్తున్న మంత్రి సబితారెడ్డి

ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో మంత్రి సబితారెడ్డి

హుడాకాంప్లెక్స్: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండా నీళ్లు, పుష్కలంగా చేపలతో కళకళలాడుతున్నాయని మంత్రి సబితారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. గతంలో చేపల కోసం ఆంధ్రప్రదేశ్‌పై ఆధారపడేవారమన్నారు. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా సీఎం కేసీఆర్.. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లో పూడిక తీయించి, అభివృద్ధి చేయించారన్నారు. ఇందుకోసం రూ.10 వేల కోట్లు వెచ్చించారన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువులన్నీ నిండుకుండల్లా మారాయన్నారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చేపపిల్లలను వీటిలో వేయడం ద్వారా మత్స్య సంపద గణనీయంగా పెరిగిందన్నారు. దీంతో చేపలు దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని సంతోషం వ్యక్తంచేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో నీళ్ల గోస..

ఉమ్మడి రాష్ట్రంలో వేసవి కాలం వచ్చిందంటే పశువుల కోసం నీటితొట్లు నిర్మించేవారమని, ఇందులో నీటిని నింపి ఆయా గ్రామాల్లోని మూగజీవాల దాహార్తి తీర్చామని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత చెరువులు, కుంటలు నిండా నీళ్లతో తొణికిసలాడుతున్నాయని, భూగర్భ జలాలు సైతం భారీగా పెరిగాయని సంతోషం వ్యక్తంచేశారు. గంగపుత్రులు, మత్స్యకారులు, ముదిరాజ్‌ల కోసం జిల్లాలోని 765 చెరువుల్లో చేప పిల్లలు, రొయ్యల పెంపకం చేపట్టినట్లు మంత్రి వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, బొగ్గారపు దయానంద్ గుప్తా, జిల్లా మత్స్యశాఖ అధికారి సుకృతి, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, మత్స్యకారుల సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మంత్రి ముఖాముఖి

దిల్‌సుఖ్‌నగర్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్‌కేపురం డివిజన్‌లోని కిన్నెర గ్రాండ్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులతో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ముఖాముఖి ఏర్పాటు చేసినట్టు బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, వివిధ సంస్థల చైర్మన్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R. DISTRICT AT HAYATHNAGAR
O.S. No. 305 of 2022


Between
M.V. Annapurna D/o. M.V. Chalapathi Rao,
--Plaintiff
AND
Chendienti Shiva Prasad, S/o. Chinna kondaiah.
--Defendant

NOTICE

Please take Notice that the Plaintiff has filed the above suit of Eviction of the Defendant by name C. Shiva Prasad, S/o. C. Kondaiah for the House bearing No. 5-7-83, Ground Floor in Plot No. 234 Situated at Saheb Nagar, B.N. Reddy Nagar, Vanasthalipuram, L.B. Nagar, R.R. District. The above said case is posted to 21-06-2023 for your appearance at 10:30 A.M. failing which necessary orders may be passed in your absence.

By Order of the Court
Sd/- Vasant Rao Deshpande
Advocate
1-1-283/B, Flat No. 301-B, Goutam Towers, Opp: Me-Seva, Chikkadpally, Hyderabad - 500020. Mobile : 9949559896.

ముగిసిన వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరం



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో అతిథులు

నాగోలు: తెలంగాణ నాట్యమేళం బతుకమ్మ నృత్యకళా మండలి నిర్వహణలో వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం కొత్తపేటలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖ సంగీత కళాకారులు యుగంధర్ శంబళ, విజయశ్రీ శంబళ హాజరై శిక్షణ పూర్తి చేస్తుకున్న చిన్నారులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకట్ రాముడును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జోర్రిగల శ్రీనివాస్, శ్రీధర్, బతుకమ్మ నృత్యకళా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు, సుధాకర్, మల్లేష్ పాల్గొన్నారు.